# మాయ దోషి కాదు ......2-5-83

జ్ఞానసాగరుడు, సర్వశక్తివాన్ శివబాబా పిల్లల నుండి యజమానులు అయిన పిల్లలతో మాట్లాడుతున్నారు :-

ఈరోజు బాప్‌దాదా మొత్తం సంఘటనలో విశేషంగా ఎవరిని చూస్తున్నారంటే ఎవరైతే జ్ఞానం మరియు యోగం యొక్క స్వరూపంగా అయ్యి లేదా మాస్టర్ రచయిత యొక్క స్థితిలో స్థితులై ఉన్నవారిని. జ్ఞాని మరియు యోగి అని అందరూ పిలవబడుతున్నారు కానీ బాబా సమాన జ్ఞానీ ఆత్మ, యోగీ ఆత్మగా అవ్వటంలో నెంబర్‌వారీగా ఉంటున్నారు. బాబా సమానం అంటే మాస్టర్ రచయిత స్థితిలో సదా స్థితులై ఉండాలి. ఈ మాస్టర్ రచయిత యొక్క సహజ ఆసనంపై స్థితులు అయిన శక్తిశాలి ఆత్మ ముందు మొత్తం రచన దాసీరూపంలో సేవలో సహయోగిగా అవుతుంది. మాస్టర్ రచయితలు సెకనులో తమ శుద్ధ సంకల్పం అనే ఆజ్ఞ ద్వారా ఏ వాతావరణం కావాలంటే అది తయారు చేసుకోగలరు. ఎటువంటి తరంగాలు వ్యాపింపచేయాలంటే అటువంటి తరంగాలు వ్యాపింపచేయగలరు. ఏ శక్తిని ఆహ్వానిస్తే ఆ శక్తి సహయోగి అవుతుంది. ఏ ఆత్మకి ఏ అప్రాప్తి ఉందో దానిని తెలుసుకుని సర్వప్రాప్తులకి మాష్టర్ దాతగా అయ్యి ఆ ఆత్మలకు ఇవ్వగలరు. ఇటువంటి శక్తిశాలి మాస్టర్ రచయితలు సదా సహజ ఆసనధారిగా ఎంతవరకూ అయ్యారు అనేది చూస్తున్నారు. ఏమి చూస్తారు? అందరూ అయితే నెంబర్‌వన్‌గా ఉన్నారు. కానీ మాస్టర్ రచయితలుగా పిలువబడేవారు తమ అంటే సంకల్పశక్తి యొక్క వ్యర్థ సంకల్పాలతో భయపడిపోతున్నారు. గాభారా పడిపోతున్నారు. స్మృతి యొక్క ప్రవాహ వేగం తక్కువ అయిపోతుంది. అందువలన ఉత్సాహ ఉల్లాసాలు యొక్క వేగం కూడా తక్కువైపోతుంది. మానసిక బలహీనత అనే చెమట పట్టేస్తుంది. అలా అవుతుంది కదా? ఏమి చేయను? ఎలా చేయను? అంటూ అలజడి అయిపోతున్నారు. పొరపాటు అయితే ఒక్క సెకనే తమ మాస్టర్ రచయిత స్థితి నుండి క్రిందికి వచ్చేస్తున్నారు. ఎక్కడ స్థితి ఉందో లేదా విస్మృతి వచ్చిందో అక్కడ ఆ సెకనులోనే మాయ సేన వ్యతిరేకంగా వచ్చేస్తున్నాయి. మాయను ఎవరు ఆహ్వానిస్తున్నారు? స్వయమే క్రిందికి వచ్చేస్తున్నారు. స్థితి అనే ఆసనం వదిలేస్తున్నారు. ఖాళీ స్థానాన్ని మాయ ఆక్రమిస్తుంది. అందువలన మాయ చెప్తుంది "నేను దోషిని కాదు కానీ మీరు ఆహ్వానిస్తే వస్తాను" అని. అర్థమైందా? మంచిది. ఈరోజు కలుసుకునే రోజు. ఇంకా ఏమేమి చేస్తున్నారో అది తర్వాత చెప్తాను.

మాస్టర్ రచయితలకు, సహజ ఆసనధారులకు, సదా పిల్లల నుండి యజమాని యొక్క స్మృతి స్వరూపులకు సదా బాబా నుండి యజమాని యొక్క స్మృతి స్వరూపులకు సదా బాబా సమానంగా జ్ఞానయుక్తులకు, శ్రేష్ట ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.


Created by Universal Document Converter